# నాణ్యమైన విద్యకు ప్రతీకగా
# "నలందా హై స్కూల్".










"ఆర్మూర్ ప్రాంతంలో నాణ్యమైన విద్యకు ప్రతీకగా నిలిచిన నలందా హై స్కూల్. మామిడిపల్లిలో 2004 సంవత్సరంలో కేవలం 60 మంది విద్యార్థులతో ప్రారంభమైంది. విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ మరియు పోటీ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో పాఠశాల తన ప్రయాణాన్ని ప్రారంభించింది. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ నాయకత్వంలో నలందా హై స్కూల్ అనేక విజయాలను సాధించింది. వారి దూరదృష్టి, కృషి మరియు విద్యపై ఉన్న నిబద్ధతతో పాఠశాల ఆర్మూర్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును పొందింది.















## ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలో "చిన్న ప్రారంభం... గొప్ప విజయయాత్ర".
## క్రమశిక్షణతో విద్యా సంస్థను ముందుకు తీసుకెళ్తున్న అన్నదమ్ములు ప్రసాద్, సాగర్.

**వేగుచుక్క న్యూస్:**

2011 సంవత్సరంలో నలందా హై స్కూల్ సొంత భవనంలోకి ప్రవేశించింది. ఆధునిక తరగతి గదులు, ప్రశాంతమైన విద్యా వాతావరణం, విద్యార్థులకు అనుకూలమైన సౌకర్యాలతో పాఠశాల మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. ప్రస్తుతం నలందా హై స్కూల్‌లో 900కు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇది తల్లిదండ్రులు మరియు సమాజం పాఠశాలపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం.

**"అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య".**

పాఠశాలలో ఉత్తమ బోధనా నైపుణ్యాలు కలిగిన అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీ విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థుల మేధస్సును పెంపొందించేందుకు ఆధునిక పద్ధతుల్లో బోధన అందిస్తున్నారు. చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాల వైపు నడిపిస్తున్నారు. 4వ మరియు 5వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ఒలింపియాడ్ శిక్షణ అందిస్తూ చిన్న వయసులోనే పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు.

**"భవిష్యత్ ఇంజినీర్లకు బలమైన పునాది".**

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు బలమైన ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ అందిస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. "పోటీ ప్రపంచానికి ముందస్తు అందిస్తూ, ఈ అబ్యాస్ సహకారంతో పాఠశాల స్థాయి పరీక్షలతో పాటు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో అభ్యాసంలో నూతన మార్పులు చేస్తూ, ప్రతి సంవత్సరం కొత్త టెక్నాలజీలను బోధన మరియు అభ్యాస విధానాల్లో ప్రవేశపెట్టి విద్యార్థులకు ఆధునిక విద్య అందిస్తున్నారు.

**"ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో ప్రతిభా పతాకం".**

నలందా హై స్కూల్ విద్యార్థులు ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ పాఠశాలకు గౌరవాన్ని తీసుకొస్తున్నారు. ప్రతి పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానిస్తూ మెడల్స్, ట్రోఫీలు మరియు సర్టిఫికెట్లు అందిస్తున్నారు. ప్రతి ప్రతిభకు ప్రత్యేక గుర్తింపునిస్తూ, సబ్జెక్ట్ వారీగా సర్టిఫికెట్లు, తరగతి వారీగా హ్యాండ్‌రైటింగ్ సర్టిఫికెట్లు అందిస్తూ ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తిస్తున్నారు.

**"2024-25 బెస్ట్ ఒలింపియాడ్ స్కూల్‌గా గౌరవం".**

2024-2025 విద్యా సంవత్సరానికి నలందా హై స్కూల్ "బెస్ట్ ఒలింపియాడ్ స్కూల్"గా ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం.

పదవ తరగతిలో ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధిస్తూ ఆర్మూర్ ప్రాంతంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా నిలుస్తోంది. విద్యార్థుల హస్తలేఖనాన్ని మెరుగుపరచడానికి "లూసిడా హ్యాండ్‌రైటింగ్" శిక్షణ అందిస్తున్నారు.

**"సురక్షిత వసతి -- ఆరోగ్యకరమైన ఆహారం".**

పాఠశాలలో హాస్టల్ సౌకర్యంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం మరియు మినరల్ వాటర్ అందించబడుతోంది. విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యం నిస్తూ, విద్యార్థుల సంరక్షణ కోసం మంచి వార్డెన్లు మరియు 24/7 మేనేజ్‌మెంట్ అందుబాటులో ఉంటోంది.

**"అబాకస్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ".**

విద్యార్థులు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరుస్తున్నారు.

ఆర్మూర్ ప్రాంతంలోని ప్రతి ప్రాంతానికి బస్ సౌకర్యం కల్పించి విద్యార్థుల రాకపోకలకు సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

**"విద్యతో పాటు క్రీడల్లోనూ విజయం"**

విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

కబడ్డీ, ఖోఖో మరియు అథ్లెటిక్స్ వంటి మండల స్థాయి క్రీడల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాల వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తోంది. నలందా హై స్కూల్ సాధించిన ప్రతి విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు మద్దతుదారుల సహకారమే ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు పేర్కొన్నారు.



